# మున్సిపల్ / కార్పొరేషన్ల ఎన్నికలు - 2014
# లోక్‌సత్తా పార్టీ ఎజెండా

----------------------------------------

**ప్రతి వార్డుకీ ఎన్నికైన ప్రజా కమిటీలు**

**ప్రతి వార్డుకీ రూ. 1000/- తలసరి జనాభా గ్రాంటు**

మన వార్డులో, మన కోసం మన డబ్బు ఖర్చు చేసే
ప్రత్యక్ష పద్ధతి ప్రజాస్వామ్యం కోసం లోక్‌సత్తాపార్టీని గెలిపించండి

----------------------------------------

పన్నులు కట్టేది ప్రజలు. తమ ఓటు ద్వారా అధికారం ఇచ్చేది ప్రజలు. కాని మనం నివసించే పట్టణాలు, నగరాలు అధ్వాన్నంగా వున్నాయి. శుద్ధిచేసిన మంచినీటికి గ్యారంటీ లేదు. అరకొర పారిశుధ్యంతో ఈగలు, దోమల వీరవిహారంతో అనారోగ్యం వెంటాడుతున్నది. గోతుల రోడ్లు, వెలగని లైట్లు సర్వ సాధారణం.

ప్రభుత్వ పాఠశాలలలో పిల్లల చదువును పట్టించుకునే స్థితిగాని, ప్రభుత్వ ఆరోగ్య సేవలు అందించే స్థితిగాని లేదు. దీనికి తోడు పాలనలో అవినీతి. ప్రభుత్వ పథకాలు, కాంట్రాక్టులు, కొనుగోళ్లు అన్నింటా అవినీతి. ఈ అనర్థాలన్నింటికీ పాలన ప్రజల మధ్య లేకపోవడం. ఢిల్లీ నుండి, రాష్ట్ర రాజధాని నుండి పథకాలు రూపొందించే పద్ధతి సాగుతున్నది. అక్కడ రూపాయి విదిలిస్తే ఇక్కడ మనకు పావలా కూడా చేరడం లేదు. ఎన్ని పార్టీలు అధికారంలోకి వచ్చినా ఈ పద్ధతి మారడం లేదు.

అందుకే లోక్‌సత్తా పార్టీ "పౌరులు కేంద్రంగా పాలన వుండాలన్న" పద్ధతిని ప్రకటించింది. ప్రజల పన్నుల డబ్బు వారి కోసం వారి కళ్ల ముందు ఖర్చు అయ్యే పద్ధతి కోసం పోరాడుతున్నది. ప్రజలు నివసించే చోట వారికి మౌలిక వసతులు, ప్రాథమిక అవసరాలు తీర్చడం అన్నది పాలనకు తొలిమెట్టుగా వుండాలి. లోక్‌సత్తా ప్రచార ఉద్యమాల ఫలితంగా వార్డు కమిటీల చట్టం వచ్చింది. కాని అమలు చేసే నాధుడు లేడు. దానికి తగినన్ని నిధులు కేటాయించే ఏర్పాటు లేదు.

ఇది ఎన్నికల సమయం. ఓట్ల కోసం వచ్చేవారిని నిలదియ్యాలి. ప్రతివార్డులో ప్రజల భాగస్వామ్యంతో ఎక్కడి పనులకు అక్కడే పరిష్కారం జరిగే పద్ధతిని సాధించుకోవాలి. లోక్‌సత్తా పార్టీ దీనికి కట్టుబడి వుంది. ఈల గుర్తుకు ఓటు వేసి లోక్‌సత్తా పార్టీ అభ్యర్థుల్ని గెలిపించండి. వార్డులలో ప్రత్యక్ష ప్రజాస్వామ్య పద్ధతిని సాధించడానికి ముందుకు రండి.

# లోక్‌సత్తా జనం మేనిఫెస్టో

**1. ప్రతి వార్డుకీ ఎన్నికైన ప్రజా కమిటీలతో ప్రత్యక్ష ప్రజాస్వామ్యం**

➢ కౌన్సిలర్/కార్పొరేటర్ అధ్యక్షులుగా ప్రతివార్డులో అన్ని పోలింగ్ స్టేషన్ల నుండి ఎన్నికైన ప్రజాప్రతినిధులు సభ్యులుగా, కాలనీ అసోసియేషన్స్, స్వచ్ఛందసంస్థల భాగస్వామ్యంతో వార్డు ప్రజా కమిటీల ఏర్పాటు. ప్రతి వార్డుకూ ఓటర్లందరితో కూడిన ఏరియా సభలు.

➢ **వార్డు కమిటీలకు నేరుగా నిధులు**

– వార్డు జనాభా ప్రాతిపదికగా తలసరి రూ. 1000/- వార్షిక గ్రాంటు.
*ఉదా:- 4000 జనాభా వున్న వార్డు ప్రజాకమిటీకి 5 ఏళ్లలో 2 కోట్ల రూపాయలు గ్రాంటు.*

➢ **స్థానిక పాలనలో ప్రజాకమిటీల అధికారాలు**

– వార్డు అభివృద్ధికి సూక్ష్మ ప్రణాళిక రూపొందించి అమలు చెయ్యడం.

– మంచినీటి సరఫరా పర్యవేక్షణ, డ్రైనేజి ఇతర పారిశుద్ధ్య పనుల నిర్వహణ, రోడ్లు, లైట్లు, గ్రంథాలయాలు, పార్కులు, ఆటస్థలాల నిర్వహణ బాధ్యత ప్రజాకమిటీకి దఖలు పర్చడం.

– మున్సిపల్ పాఠశాలలు, ఆరోగ్య కేంద్రాలు, అంగన్‌వాడీలు, ఇతర సంస్థలపై అజమాయిషీ. ప్రభుత్వ ఆస్తుల పరిరక్షణ–కబ్జాల నిరోధానికి చర్యలు తీసుకునే అధికారం.

– వార్డు కమిటీల ఆధ్వర్యంలో ఏరియా సభల ద్వారానే అన్ని ప్రభుత్వ పథకాల (ఇళ్లు, ఫించన్, సబ్సిడీలు) లబ్ధిదారుల ఎంపిక. వార్డు స్థాయిలో అమలు జరిగే అన్ని ప్రభుత్వ పథకాల అమలుపై పర్యవేక్షణ.

**2. జనజీవన భద్రత**

➢ వార్డు స్థాయిలో దొంగతనాలు, దోపిడీలు, మహిళలపై అత్యాచారాలు, వేధింపులను అరికట్టడానికి కమ్యూనిటీ పోలీసింగ్ వ్యవస్థ ఏర్పాటు.

**3. మున్సిపాలిటీలలో సిటిజన్స్ ఛార్టర్లు-సమాచార హక్కు**

➢ మున్సిపాలిటీ అందించే సర్టిఫికేట్లు, ఇంటిప్లాన్, ఆస్తిపన్ను, కుళాయి కనెక్షన్ వగైరా – సేవలకు నిర్దిష్ట గడువుతో సిటిజన్స్ ఛార్టర్లు. గడువు మీరితే రోజుకు రూ. 200/- పరిహారంగా చెల్లించే ఏర్పాటు.

➢ మున్సిపల్ సమాచారాన్ని హక్కుగా పొందడానికి తగిన ఏర్పాటు.

**4. అవినీతికి అడ్డుకట్ట**

➢ మున్సిపల్ కొనుగోళ్లలో పారదర్శక పద్ధతులు,

➢ మున్సిపల్ కాంట్రాక్టులన్నింటిలో నాణ్యతా పరీక్షల అనంతరమే పూర్తి చెల్లింపులు.

➢ అవినీతి ఆరోపణలపై తక్షణ విచారణకు అంబుడ్స్‌మన్ వ్యవస్థ.

**5.** మున్సిపల్ సమావేశాలను ప్రజలు ప్రత్యక్షంగా చూడటానికి ప్రజాగాలరీ.
కౌన్సిలర్/కార్పొరేటర్లను రికాల్ చేసే పద్ధతి.